2. ఆ నీతిపురమున - నాకాశమున వెల్గు - భానుండు శశి కానఁ - బడఁ బోవు దేదీప్య = మానంబై విలసిల్లు - మానిత గొఱ్ఱియ - దానికి జ్యోతియై తనరుచుండు నహహ ॥పరిశుద్ధం॥

3. శృంగారమైనట్టి - బంగారు వీధులలో - చెంగు చెంగున దాఁటు - శ్రేష్ఠ సమయంబున = మంగళ ప్రదమైన - మహిమ రాజ్యమునందు - రంగైన ప్రభుయేసు - రాజున్ దర్శింతును ॥పరిశుద్ధం॥

4. తళతళ మెఱసెడు - ధవళంపు టంగీలు - కళ లీనుచుండంగ - గాఢ్లార ధరియించి = భళిర భళిర యంచు - భక్తాళితో నెపుడు - నెళవుగా నుందుము - నిజ రక్షకుని చెంత ॥పరిశుద్ధం॥

5. భూరి వీణెలు చేతఁ - బొల్పుగ ధరియించి - సారెకు మీటుచు - సంగీత ములు బాడి = శ్రీ రాజా నీకు జో - హారంచు ప్రభు యేసు -పేరఁ గీర్తింతురు - ప్రియ భక్తులందఱు ॥పరిశుద్ధం॥

6. కరములు జోడించి - శిరముల్ క్రిందికి వంచి - వరపీఠమును జుట్టి - తిరుగు దూతలఁగూడి = పరిశుద్ధం పరిశుద్ధం - పరిశుద్ధమని నేను - పరమ సంగీతంబు - బాడుచుండెద నాహా ॥పరిశుద్ధం॥

-తూలూరి కొర్నేలియన్

## 506 పిల్లల మోక్షగానము

రా -ఆనందభైరవి (చాయ : ఓ మా తండ్రి నీదు నామము) తా-ఆది

మహిమ మహిమ మహిమ యనుచును - శిశువులు [1]ని- ర్మల [2]వినోద ధ్వనులు నిలుతురు = అహమ మా [3]యఘంబు లెల్ల - నణఁచె వీని నామమనుచు - బహు విధంబులైన పాట - ల్పాడుచు నాడుచు వేఁడుచు గూడుచు ॥మహిమ॥

1. [4]శత సహస్ర సంఖ్య మించి - బాల [5]సం - చయము ప్రభుని గద్దె చుట్టున = [6]నతులితంబు లైన కాంతి - [7]గతుల నమర మింటఁ బాడ - నీతీరు నెవరు దెచ్చి రచటి - కేగతిఁ దాఁగూడి మ్రోగఁగ సాగిరి ॥మహిమ॥

[1]పవిత్రమైన. [2]ఇంపైన. [3]పాపములు. [4]నూరువేలు. [5]సమూహము. [6]పోల్చ శక్యముకాని. [7]స్థితులయందు.



2. వింతయైన [1]మతులు జేయఁగా - నెవఁడు తనదు -విలువలేని [2]నల్లఁ జల్లగ= [3]సమసెనో యఘంబు లట్టి - జనకుఁడైన ప్రభువు నెదుట - నమల [4]కోమంలబులైన - యాటలఁ బాటల [5]మీటుచుఁ జాటుచు ॥మహిమ॥

3. తాము ప్రభుని కృపను మిగులను - జూచి యతని - దయను లోక మందు వేడ్కను = ప్రేమఁజెంది యిపుడు గొఱ్ఱె - పిల్లయైన ప్రభువు నెదుట - దాము మోద [6]మలర నిలిచి - వేమరు దామెల్ల నా మోముఁ బ్రేమించి ॥మహిమ॥

-విలియం బెర్రి

## 507 పరమ యెరుషలేము

రా -బంగాళార్ఘురి (చాయ : వెరువనేల మనసా) తా-ఆది

పరమేదేశ మిదిగో - నూతన - యెరూస లేమదిగో- సోదర = తిర మగు పురమది - దివ్య సుందరము - తరముగాదు త - ద్దయు వర్ణింపగ ॥బరమ॥

1. ద్వాదశ రత్నములా - [7]ప్రోలుపు - నాదులుగా నుండు సోదర = యాదట దీరక - నాణి ముత్తియ వి - నోదద్వారముల - నమరి వెలయు ॥బరమ॥

2. శుద్ధ సువర్ణమున - నెంతో - శుద్ధి మార్గముండు - సోదర = శుద్ధు లెల్ల బరి - శుద్ధ గానముల - శుద్ధుని నెప్పుడు - స్తుతి యొనరింతురు ॥బరమ॥

3. పరమ జనకు సముఖం - బచ్చట - నరులతోడ నుండన్ - సోదర = నరులు దేవుని - నరులై యుందురు - పరమాత్ముడు దన - వారలతో నుందును ॥బరమ॥

4. కన్నీరుండదుగా - దేవుఁడు గన్నుల దుడుచునుగా - సోదర = యెన్నఁగ మరణం - బిక నుండదు మరి - చెన్నుగ భేదము - శీఘ్రము దొలఁగును ॥బరమ॥

[1]మనస్సులగల వారిగా. [2]రక్తము. [3]నాశనమాయెను. [4]మృదువులు. [5]వాద్యములు వాయించుచు. [6]సంతోషము విస్తరించునట్లుగా. [7]పట్టణము.